ఆలయాలకు కార్తీక శోభ

కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు చంపాపేట, హస్తినాపురం, కర్మన్‌ఘాట్, కొత్తపేట, చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాల్లో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా డివిజన్లలోని ఆలయాలు బుధవారం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల ప్రాంగణాల్లో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో దంపతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించారు.

- కొత్తపేట, నవంబరు 5(ఆంధ్రజ్యోతి)

ఉదయం నుంచే బారులుదీరిన భక్తులు

చంపాపేట, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలో ధ్యానాంజనేయస్వామికి సింధూర అభిషేకం, శివాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

చాదర్‌ఘాట్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): గడ్డిఅన్నవరం క్షేత్రంలోని శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామికి సుమారు 1200 మంది దంపతులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. శాలివాహననగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 365 ఒత్తులు కాల్చి, బ్రాహ్మణులకు దీప దానం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సలీంనగర్‌లోని శ్రీ షిర్డీసాయి సంస్థాన్‌లో చండీహోమం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు.


భక్తులతో కిటకిటలాడుతున్న దిల్‌సుఖ్‌నగర్‌లోని శారదా చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయం


కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలో పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

కొత్తపేట, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్‌లో స్నేహపురి కాలనీలోని శ్రీ పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీనివాస మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మోహన్‌నగర్, ఎస్‌బీహెచ్ కాలనీలో, సత్యానగర్‌లో గల హరిహర క్షేత్రం, కొత్తపేటలోని పురాతన భక్తాంజనేయ స్వామి వారి ఆలయం, ప్రసన్న మహాకాళి ఆలయాల్లో, నాగేశ్వర్ కాలనీ దాసాంజనేయ స్వామి తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.


గడ్డిఅన్నవరం క్షేత్రంలో జరిగిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో భక్తులు


హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు


శివగంగ కాలనీలోని సదాశివేశ్వరాలయంలో కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు


గడ్డిఅన్నవరం క్షేత్రంలోని శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామికి పూజలు చేస్తున్న చైర్మన్ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణయ్య, కోశాధికారి శ్రీనివాసరావు తదితరులు


వివేకానందనగర్ సప్తగిరి కాలనీలో..


దిల్‌సుఖ్‌నగర్‌లోని శివాలయానికి బారులు దీరిన భక్తులు


హనుమాన్ ఆలయంలోని కోనేరులో పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఈవో లావణ్య, ధర్మకర్తలు


ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ తారామతిపేట గ్రామంలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

సంతోష్‌నగర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పూర్ణోదయ కాలనీలో రూ.60లక్షల వ్యయంతో చేపట్టిన నూతన బాక్స్‌డ్రైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అమర్‌నాథ్‌రెడ్డి, అమరేష్, కాలనీ కమిటీ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదిరెడ్డి, గాంధీ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాలా బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేతారెడ్డి

జూబ్లీహిల్స్‌లో ప్రచారం


జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డితో కలిసి రహమత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు కందాళ బల్‌దేవ్ రెడ్డి, రంగ జంగమయ్యగౌడ్, పాపయ్యగౌడ్, కొండల్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి)

పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

చాదర్‌ఘాట్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పుణ్య క్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ సమత తెలిపారు. ఈనెల 8న రాత్రి 9గంటలకు దిల్‌సుఖ్‌నగర్ డిపో నుంచి బయల్దేరి అమరావతి అమర లింగేశ్వరస్వామి దేవాలయం, మంగళగిరి పానకాల నర్సింహ్మా స్వామి, కోటప్పకొండ త్రికోటేశ్వర దేవాలయాలకు ఆది, సోమవారాల్లో వెళ్తాయని తెలిపారు. తిరిగి సోమవారం బయల్దేరి మంగళవారం ఉదయం నగరానికి చేరుకుంటాయని తెలిపారు. 40 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన మెట్రో డీలక్స్ బస్సును ఏర్పాటు చేసినట్లు డీఎం తెలిపారు. టికెట్ చార్జీ పెద్దలకు రూ.1500లు, పిల్లలకు రూ.800లు వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ప్రయాణికులు ఫోన్ నం. 7989928321, 9063102132 లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చోరీ

కొత్తపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మన్సూరాబాద్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీ తాళం పగులగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. ఎల్‌బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం గ్రిల్‌కు ఉన్న తాళం పగులగొట్టి గుర్తుతెలియని దుండగులు లోపలికి ప్రవేశించారు. హుండీ తాళం పగులగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. బుధవారం ఉదయం స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఎల్‌బీనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆలయ పరిసరాల్లో గల సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.


అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి

అయ్యప్పస్వామి మహాపడిపూజ

ఎల్‌బీనగర్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్‌కాలనీలో అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి సంజీవరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడిపూజలో అయ్యప్పలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డితో పాటు కృష్ణయ్య, యాదగిరి, సైదులు, ఎల్లన్న, వసుంధర్ తదితతరులు పాల్గొన్నారు.